జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 15 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 9



2
శివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ

## భక్తులకు మెరుగైన సేవలు

అందుబాటులో సమాచారం.. అన్ని సేవలు
అన్ని మార్గాల్లో సైన్ బోర్డులు
క్యూలైన్లు ఇతర చోట్ల తాగునీటి వసతి
అందుబాటులో బేబీ ఫీడింగ్ సెంటర్
దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు




7

## ప్రజాస్వామ్యమా? పైసాస్వామ్యమా?

అమ్ముడుపోతున్న 'ఓటు'..
ఆందోళనలో సామాన్యుడు!



5





పశువుల పాకలకు నిలయాలుగా

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు?

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా డబుల్ బెడ్ రూం ఇళ్లు, ?
ప్రజా ప్రభుత్వం పై నమ్మకంతో పేదలు ఎదురుచూపులు.
నిర్మాణాలు పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని వేడుకోలు..

8

# షాట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## భారీ ఆస్తి నష్టం

**హుజూరాబాద్ , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలోని మారుతినగర్ లో విద్యుత్ షాట్ సర్క్యూట్ తో రిఫ్రిజిరేటర్ పేలి ఇల్లు దగ్ధమైంది. స్థానికులు, భాదితులు తెలిపిన వివరాల ప్రకారం... సొల్లు శాంతమ్మ ఇంట్లో దాసారపు మధునమ్మ అనే కూరగాయల వ్యాపారి అద్దెకు ఉంటుంది.

మిగతా 2లో..



## షార్ట్ సర్క్యూట్ తోఇల్లు దగ్ధం

(మొదటి పేజీ తరువాయి)...



శనివారం రాత్రి రిఫ్రిజిరేటర్ నుండి ఒక్కసారిగా మంటలు రావడంతో మధునమ్మ కేకలు వేసింది. దీంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అర్పేందుకు ప్రయత్నిస్తుండగా గూన పెంకుల ఇల్లు కావడంతో మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బందితో పాటు కాలనీవాసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అప్పటికే ఇల్లు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం జరిగింది. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో భాదితుల రోదనలు మిన్నంటాయి.

### ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు ఖాళీ

ఇల్లు దగ్ధమవుతుందన్న విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తుండగా ఆదిలోనే నీళ్ళు ఆగిపోయాయి. ఏదైనా విపత్తులు సంభవిస్తే ఆదుకునేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాల్సిన అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ లో నీళ్ళు లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఫైర్ ఇంజన్ లో నీళ్ళు లేకపోవడంతో మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఓవర్ యాక్షన్ చేస్తూ హుజూరాబాద్ కు సమీపంలో ఉన్న జమ్మికుంట ఫైర్ సిబ్బందికి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఆ ఫైర్ ఇంజన్ కూడా వచ్చి మంటలు ఆర్పారు.

## ముస్తాబవుతున్న శివాలయాలు

మెడిపెల్లి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):





మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు శోభాయమానంగా ముస్తాబ వుతున్నాయి. గ్రామాలన్నింటిలోనూ భక్తి వాతావరణం నెలకొంది. దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, వల్లంపెల్లి లోని శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం, కొండాపూర్ లోని సంగమేశ్వర స్వామి ఆలయం, తోబగ్రావుపేట, పోరుమాల్ల గ్రామాల శివాలయాలు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణాలు రంగవల్లులతో కళకళలాడుతున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న తోబగ్రావుపేటలోని పాలరాతితో నిర్మితమైన శివాలయం భక్తులను ఆకట్టుకుంటోంది. ఎక్కడా లేని విధంగా నిర్మాణ శైలి ఉండటంతో ఈ ఆలయం ప్రత్యేక గుర్తింపు పొందింది. మూడురోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాద పంపిణీ, దర్శన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

## రాజ్యాధికారం కోసం మాదిగలు సంఘటితం కావాలి

### మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):

రాజ్యాధికార సాధన కోసం మాదిగలు చైతన్యవంతులై సంఘటిత శక్తిగా ఎదగాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని ప్రతిమ హోటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో మాదిగ మేధావుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన “మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సు” లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావం చూపాలంటే మాదిగల ఐక్యత అత్యవసరమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 12 శాతం జనాభా కలిగిన మాదిగలు సంఘ ుటితంగా ఉంటే ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలపై తమ ప్రభావాన్ని చూపగలరని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న ఎస్సీలు ఐక్యంగా ఓటు హక్కును వినియోగిస్తే రాజ్యాధికార సాధన సాధ్యమవుతుందన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో అమరులైన వారికి స్మారక స్థూపం నిర్మించి, ఒక్కో కుటుంబానికి కోటి ఆర్థిక సాయం, ఇంటికో ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను కోరినట్లు తెలిపారు. అధికారం లేకపోవడమే మాదిగల వెనుకబా టుతనా నికి కారణమని పేర్కొన్నారు.



### అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి : డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూతపడ్డ లెదర్ పార్కులను పునరుద్ధరించి, అవసరమైన చోట కొత్త లెదర్ పార్కులను ప్రారంభించాలని కోరారు. లీజుకు ఇచ్చిన స్థలాల లీజులను రద్దు చేసి ప్రభుత్వం నేరుగా నిర్వహణ చేపట్టాలని సూచించారు.

### మాదిగలు ఏకతాటిపైకి రావాలి : పసునూరి దయాకర్

వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ మాదిగలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, తమ ఓట్లను తమ జాతి అభ్యర్థులకు వేయడం ద్వారా రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎన్నేళ్లుగా విడిపోయిన మాదిగలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ కనుకయ్య, ఎం. విజయ్ కుమార్, గజ్జెల స్వామి, పల్లెల వీరస్వామి, డాక్టర్ కె. శ్రీనివాస్, బొంకూరు శంకర్, ఎం. దేవేందర్, బండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విజ్ఞాన విహారయాత్రలో ఊట్‌పల్లి విద్యార్థులు

కథలాపూర్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):

మండలంలోని ఊట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా హైదరాబాదులోని చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం, సచివాలయం, జంతుప్రదర్శనశాల, పురాతన దేవాలయాలు, చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. ఈ విహారయాత్రలో విద్యార్థులు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా ఆస్వాదించారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటన విద్యార్థులకు అనుభవాత్మక అభ్యాసాన్ని అందించింది. విద్యార్థులు సైన్స్ ప్రదర్శనశాలలు, చారిత్రక కట్టడాలు, ప్రకృతి సౌందర్య ప్రదేశాలను సందర్శించి వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. అక్కడి మార్గదర్శకులు వివిధ అంశాలపై వివరాలు




తెలియజేయగా పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్షంగా చూడడం వల్ల విద్యార్థుల అవగాహన మరింత పెరుగుతుందని, విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాదృక్పథాన్ని పెంపొందిస్తాయని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల బృందం శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, సతీష్ కుమార్, చిరంజీవి, రమ్య, అన్నపూర్ణ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి మహాజాతరకు 1200 మంది పోలీస్ బందోబస్తు

వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):

భీమేశ్వర ఆలయంలో ఈనెల 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర సందర్భంగా జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణ పరిధిలోని మహారాజా ఫంక్షన్ హాల్ లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ ఎన్నో వ్యయప్రయాసాలకుఓర్చిసుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా, ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా 1200 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర



విజయవంతం చేయాలన్నారు. భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు నిరంతరం నిఘాఉంచాలన్నారు. జాతరలో మహిళా రక్షణార్థం, షీ. టీం, బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలోవిధుల్లోఉంటారనిపేర్కొన్నారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు. పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు., భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీసంఖ్యలో వచ్చేవాహనాలను క్రమపద్ధతిలో పార్కింగ్చేసేలా చూడాలని, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్, సమస్యతలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్‌లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ, వెంట ఏఎస్పీ రుత్వికాసాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ లు ,సిబ్బంది పాల్గొన్నారు.

# సాంబాశివా సన్నిధిలో కుంకుమ పూజలు

**గీతా హవన యజ్ఞం**

**నేడు మహా దేవుని కళ్యాణం**

**రేపు రథోత్సవం జాతర**

**మహోత్సవాలకు భక్తుల తాకిడి**





**బుగ్గారం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో పచ్చని పొలాల నడుమ వెలసిన అతి ప్రాచీన సంతానయుక్త స్వయంభూ సాంబ శివ నాగేశ్వరాలయంలో మహాశివరాత్రి జాతర మహో త్సవాలు ఆధ్యాత్మిక వైభవంతో కొనసాగు తున్నాయి. 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం గీతా పారాయణం, గీతా హవన యజ్ఞం, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతా ధర్మ ప్రచార కేంద్రం (రొటీగూడ) కు చెందిన పూజ్య శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి మౌనస్వామీజీ, పాద లక్ష్మీనరసింహ శాస్త్రి, గోదావరిఖని గీతా సత్సంగ్ బృందం సభ్యులు పాల్గొని భక్తుల మధ్య గీతా పారాయణం నిర్వహించారు. విశ్వశాంతి, లోకక్షేమం, కాలసర్పయోగ శాంతి కోసం గీతా హవన యజ్ఞాన్ని వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. అనంతరం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు అర్పించి భక్తి భావంతో సేవలు సమర్పించారు. కార్యక్రమం అనంతరం హమాలీ సంఘం సహకారం తో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు

**నేడు శివ పార్వతుల కళ్యాణం**

నేడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం మహా చండి హోమం జరగనుంది. అనంతరం అందంగా ముస్తాబు చేసిన పల్లకిలో సాయంత్రం గ్రామ వీధుల నుండి శివపార్వతుల విగ్రహాలను శోభాయాత్రగా ఒగ్గు కళాకారుల డప్పు సప్పులతో ఆలయానికి తీసుకువచ్చి, పండితులు కంచర్ల శివశంకరాచార్య, తిప్పర్తి అనిల్ శాస్త్రి, వేమూనూరి రాజేష్ ఆచార్య ల వేదమంత్రాలతో, శివ దీక్ష స్వాముల భజనల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు భక్తులకు అందించనున్నారు.

**రేపు వైభవంగా రథోత్సవం**

రేపు రంగు రంగు పూలతో సుందరంగా అలంకరించిన రథంలో స్వామివారిని ఊరేగిస్తూ రథోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో కాంతులీనుతోంది. భక్తుల కోసం తాగునీరు,పార్కింగ్ వంటి సదుపాయాలు కల్పించినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఈ మహోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మసర్తి రాజిరెడ్డి,గురుస్వాములు కట్కూరి ఆంజనేయులు, కొత్తపెల్లి గంగాధర్, పొలంపెల్లి మల్లేశం, అది రమేష్,గోశాల నిర్వహకులు ఆగస్థ మహారాజ్, ఆలయ పూజారులు సాత్పడి రంగయ్య,పెరంబుదురు రామకృష్ణ, శివ దీక్ష స్వాములు పోచమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పాలక వర్గం, హమాలీ సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగూర్ గుట్టపై మహాశివరాత్రి సంబరాలు

## నేటి నుంచే రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవాలు

**బీర్ పూర్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా తుంగూర్ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ముస్తాబైంది. ఫిబ్రవరి 15 ఆదివారం నుండి మూడు రోజుల పాటు ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మూడు రోజుల ఉత్సవాలు ఫిబ్రవరి 15 (ఆదివారం): వేకువజామున సుప్రభాత సేవ, వేదపారాయణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 5 గంటలకు తోరణాల పూజ, సాయంత్రం 6:15 గంటలకు స్వామివారి కళ్యాణ మహోత్సవం, రుద్రాభిషేకం నిర్వహిస్తారు. రాత్రి 11 గంటలకు భజన కార్యక్రమం, అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల మహా రుద్రాభిషేకం జరగనుంది. ఫిబ్రవరి 16 (సోమవారం): ఉదయం 10 గంటలకు



హోమం, సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం (ఊరేగింపు) వైభవంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి 17 (మంగళవారం): జాతరలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం ఉదయం 11 గంటలకు నిర్వహించబడుతుంది.

**భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు:**

జాతర జరిగే మూడు రోజులూ భక్తులకు నిరంతర అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ చైర్మన్ ఉయ్యాల కిషన్, వైస్ చైర్మన్ సుర్వి సంతోష్ రావు తెలిపారు. జగిత్యాల, ధర్మపురి, కడెం, జన్నారం ప్రాంతాల నుండి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్, ఆలయ పాలక వర్గం మరియు గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి పౌర్ణమికి కూడా ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గుర్తు చేశారు.

# తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి

**కొండపాకలో విషాదం**



**వీణవంక, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం కొండపాక గ్రామంలో శనివారం విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గట్టు ఐలయ్య (55), వృత్తిరీత్యా గీత కార్మికుడు, తాటి చెట్టు మీదనుండి ప్రమాదవశాత్తు కింద పడిపోయి మృతి చెందాడు. శనివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఐలయ్యను వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ ఘటనతో కొండపాక గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడు ఐలయ్యకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒక కుమార్తె వికలాంగురాలు. ఇద్దరు కుమారులు రాజు, శ్రీకాంత్ ఉన్నారు. కుటుంబానికి ఐలయ్యే ప్రధాన ఆర్థిక ఆధారం కావడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ, గీత కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గట్టు ఐలయ్య కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సంఘా నాయకులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్థులు కోరుతున్నారు.

# వాసవి హైస్కూల్లో క్రీడోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కొడిమ్యాల, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మండలంలోని నాచుపల్లి వాసవి హైస్కూల్‌లో వార్షిక క్రీడోత్సవాలు2026 శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్, మేనేని రాజనర్సింగరావు, గాజుల అజయ్ గౌడ్, బొడ్డెల్లి భరత్, గోల్కొండ రాజు,అంతడుపుల జలందర్, చిర్ర చింటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు

**ప్రభుత్వ విప్ ఆది**



**వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అద్భుత విజయాన్ని నమోదుచేసింది. పట్టణ ప్రజలు ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై కాంగ్రెస్కు ఘనముమద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 90కు పైగా మున్సిపాలిటీలలో 1500కు పైగా కౌన్సిలర్లు, స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడం ప్రజావిశ్వాసానికి స్పష్టమైన నిదర్శనం. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీచేసినప్పటికీ కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా రాలేకపోయాయి.

# దమ్మన్నపేట యువ శాస్త్రవేత్తకు పీహెచ్‌డీ



**గంభీరావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన విశ్లవత్ రామ్‌విలాస్ పశ్వాన్, తండ్రి విశ్లవత్ లోక్యనాయక్ కుమారుడు, ఇండి యన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, న్యూ ఢిల్లీ నుండి సీడ్ సైన్స్ టెక్నాలజీ విభాగంలో పీహెచ్‌డీ పట్టా పొందారు. టీజీఎమ్ఎస్ బేసిడ్ పూష జిఆర్‌హెచ్ 56 పై చేసిన ఆయన పరిశోధన రైతులకు ఎంతో ప్రయోజనకరంగా నిలవనుంది. గ్రామ ప్రజలు, మిత్రులు ఆయనను అవినందించారు. మెయిన్స్‌లో కూడా విజయాన్ని సాధించాలని ఆకాంక్షిం చారు.

# మద్యం తాగి పట్టుబడితే జైలుశిక్ష

**- ఎస్ఐ రవికిరణ్**

**కథలాపూర్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):** మద్యం తాగి పట్టుబడితే జైలుశిక్ష తప్పదని ఎస్ఐ రవికిరణ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని భూషణ్రావుపేట క్రాస్ రోడ్ వద్ద శనివారం ఎస్ఐ తన బృందంతో డ్రంకన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ రవికిరణ్ ప్రతి వాహనాన్ని ఆపి బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిపైనా చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవికిరణ్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



## గీత కార్మికుని కుటుంబానికి మార్కెట్ చైర్మన్ ఆర్థిక సాయం



**చొప్పదండి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు బుర్ర ఎల్లయ్య గౌడ్ కుటుంబానికి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ శనివారం రు. 10000 ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల ఎల్లయ్య గౌడ్ తాటి చెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోయాడు. ఆయనకు కుడి భుజం పక్కటెముకలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న గీత కార్మిక కుటుంబానికి మార్కెట్ చైర్మన్ సాయం అందించారు. ఆర్థిక సాయం అందించడంతోపాటు,బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలవడం పట్ల మార్కెట్ చైర్మన్ మహేష్ ను పలువురు అభినందించారు.

## అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



**కొనరావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
అనారోగ్యం తో బాధపడుతూ కుటుంబీకులకు భారం కాకూడదని మనోవేదనతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పని శంకర్ బాబు (53) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ సిరిసిల్లలోని పలు ఆస్పత్రులు తిరిగిన వ్యాధి నయం కాకపోవడంతో మనోవేదనకు గురై శనివారం తెల్లవారు జామున తన ఇంటి సమీపంలోని రేకుల షెడ్డు కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు మృతునికి భార్య వసంత ఇద్దరు కుమారులు ఉన్నారు ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మస్కూరి కాశీరాం కోరారు. అంతిమంగా రవికిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్య లకు మనోధైర్యం కలగాలని సభలో పాల్గొన్నవారు ప్రార్థించారు.

## సూసైడ్ అటెమ్ట్ సెల్ఫీ డ్రామా.. చివరకు అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**




పోలీసు కేసుల నుంచి తప్పించుకునేందుకు సూసైడ్ అటెమ్ట్ చేస్తున్నా నంటూ సెల్ఫీ వీడియో తీసి సమాజాన్ని, పోలీసులను తప్పు దోవ పట్టించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రేమ వ్యవ హారంలో యువతిని వేధిం చడం, ఆమె కాబోయే భర్తను బెదిరిం చడం,డబ్బులు-బైక్ లాక్కోవడం వంటి కేసుల్లో ఇరుక్కొవద్దన్న ఉద్దేశంతో రోమాల ఉదయ్ అనే వ్యక్తి తప్పుడు ఆరోపణలు చేస్తూ సూసైడ్ చేసుకుం టున్నట్టు సెల్ఫీ వీడియో తీసి కనపడ కుండా పోయినట్లు పోలీసులు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జనవరి 18న ఓ యువతిని తీగలగుట్టపల్లిలోని చంద్రపురి కాలనీకి తీసుకెళ్లి బెదిరింపులకు పాల్పడిన ఉదయ్,ఆమె కాబోయే భర్తను పిలిపించి దాడి చేసి రూ.2 వేల నగదు, బైక్ లాక్కున్నట్టు దర్యాప్తులో తేలిందన్నారు. కేసు నమోదు అనంతరం ఉదయ్ సెల్ఫీ వీడియో ద్వారా పోలీసు లపై లేనిపోని ఆరోపణలు చేసి, పురుగుల మందు తాగినట్టుగా నటించి పరార య్యాడని, సాంకేతికత సాయంతో ఆచూకి కనుగొన్న పోలీసులు అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితుడిపై గతంలో కూడా రెండు క్రిమినల్ కేసులు ఉన్నాయని, సూసైడ్ డ్రామాలతో చట్టం నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# ఈఎంఆర్ఎస్‌లో ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు




**కొనరావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
కొనరావుపేట మండలం మరిమడ్ల లోని ఈఎంఆర్ఎస్ పాఠశాలలో ఫేర్‌వెల్ ఆశీర్వచన దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ రామ్ సూరత్ యాదవ్, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయగా, ఆయా కమిటీల సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. దీప ప్రజ్వలనతో కార్యక్రమానికి శుభారంభం పలకగా,అధ్యక్షుడి ద్వారా అధికారికంగా వేడుకలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి మురళి నాయక్, ఈఎంఆర్ఎస్ ఎల్లారెడ్డిపేట ప్రిన్సిపల్ ఫాతిమా, మరిమడ్ల సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్, రెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నృత్యాలు, ఉపన్యాసాలు, స్టేజ్‌పై నిర్వహించిన వివిధ ఆటల పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం భోజన ఏర్పాట్లు చేయగా, విద్యార్థుల ఆనంద కేరింతలతో కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఎంఈఓ మాట్లాడుతూ, తాను గిరిజన నేపథ్యం నుంచి వచ్చి ఈ రోజు ముఖ్య అతిథిగా పాల్గొనడం గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాల కు చేరుకొని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు అతిథులుగా హాజరయ్యే స్థాయికి ఎదగాలని ఆకాం క్షిస్తూ హృదయపూర్వకంగా ప్రోత్సహించారు. పరీక్షల కోసం ప్రతి విద్యార్థికి ఐదు పెన్నులు పంపిణీ చేశారు. ప్రిన్సిపల్, ఇతర అతిథులు విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ తమ ఆశీస్సులు అందించారు.

# మెట్‌పల్లిలో బీజేపీకి మెజార్టీ స్థానాలు ప్రజలకు ధన్యవాదాలు

- చైర్మన్ పదవిపై దృష్టి, మైనారిటీలకు వైస్ చైర్మన్ హామీ
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు




**మెట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
మెట్‌పల్లి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు అధిక స్థానాలు కట్టబెట్టిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మొత్తం 26 వార్డుల్లో 14 వార్డులు గెలుస్తామని అంచనా వేసినా, పది స్థానాలు కైవసం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ ఫలితాలు పట్టణంలో పార్టీ బలోపేతానికి నిదర్శనమని తెలిపారు. గతంలో మెట్‌పల్లి బీజేపీకి కంచుకోటగా ఉండేదని, ఇక్కడి నుంచి చెన్నమనేని విద్యాసాగర్ నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కోరుట్ల నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం మళ్లీ బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకునేందుకు పార్టీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని తెలిపారు. తెలంగాణలో మార్పు మెట్‌పల్లి నుంచే ప్రారంభమైందని, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ప్రభావం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రాధాన్యం ఇస్తామని, తమతో కలిసి చైర్మన్ పదవిని సాధించడంలో సహకరించే మైనారిటీ కౌన్సిలర్లకు వైస్ చైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇతర పార్టీలు ఈ విధమైన హామీ ఇవ్వలేదని అన్నారు. స్వతంత్రంగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు తమతో టచ్‌లో ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్‌పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్మాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ప్రజల ప్రాణాలు పణంగా పెట్టే

# రోడ్డు సమస్యకు ఎప్పుడు పరిష్కారం..?

**వీణవంక, ఫిబ్రవరి 14 ( ప్రజాజ్యోతి )**
వీణవంక మండలం, వీణవంక జంగంపల్లి, శ్రీరాములపల్లి, నర్సింగాపురం గ్రామాల ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా రోడ్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిగా చెప్పుకునే ఈ మార్గం కరీంనగర్ వెళ్లే కీలక రహదారి కావడంతో నిత్యం వాహన రాకపోకలు అధికంగా ఉంటున్నాయి. అయితే రోడ్డు మ-రమ్మతులు లేకపోవడం, పూర్తిస్థాయిలో నిర్మాణం జరగకపోవడంతో పరిస్థితి దారుణంగా మారింది. రోడ్డు గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు ప్రమాదాల భయంతో ప్రయాణిస్తున్నారు.



### దుమ్ముతో శ్వాసకోశ

ఎండాకాలంలో ఎగిసిపడే దుమ్ము గ్రామ ప్రజల ఇళ్లలోకి చేరి శ్వాసకోశ సమస్యలకు దారితీస్తోంది. చిన్నారులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాకాలంలో అయితే మట్టి, బురదతో రోడ్డు దాటడం కూడా కష్టంగా మారుతోంది అని ప్రజలు తీవ్ర అసంతృప్తితో మాట్లాడారు.

### ప్రజల ఆగ్రహం..

ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో చూడాలి అని కాంట్రాక్టర్ నిద్రపోతున్నాడు కావచ్చు అంటూ వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభించినప్పటికీ పూర్తి చేయకపోవడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యపై దృష్టి సారించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామ ప్రజలు వాహన దారులు డిమాండ్ చేస్తున్నారు.సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవు తున్నామని హెచ్చరిస్తున్నారు.



# ప్రజాస్వామ్యమా? పైసాస్వామ్యమా?

## అమ్ముడుపోతున్న ‘ఓటు’..
## ఆందోళనలో సామాన్యుడు!



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కల్పించిన అత్యంత శక్తివంతమైన ఆయుధం ‘ఓటు’. సామాన్యుడి తలరాతను మార్చే ఈ పవిత్ర హక్కు నేడు క్రమంగా తన ఉనికిని కోల్పోతోందా? ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగ అనే భావన పోయి, అది ఒక ‘వ్యాపార లావాదేవీ’గా మారిపోతోందా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాల్లో రాజ్యమేలుతున్న ‘డబ్బు’ ప్రభావంపై సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది.

### నోటుకు తలవంచుతున్న ఓటు!

ఒకప్పుడు అభ్యర్థి గుణగణాలు, సేవా భావం, సమాజం పట్ల ఉన్న నిబద్ధతను చూసి ఓటర్లు తీర్పునిచ్చేవారు. కానీ, నేడు కాలం మారింది. ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు, ఓటర్లు వివిధ పార్టీల నుంచి డబ్బులు ఆశించడం ఒక ఆనవాయితీగా మారుతోంది. “ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఓటు” అనే ధోరణి బలపడుతుండటంతో, నిజాయితీ కలిగిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడమే గగనమైపోతోంది. పనితీరు కంటే పైసా ప్రభావమే గెలుపోటములను శాసిస్తుండటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా మారుతోంది.



### పదవులకు వేలంపాటలా?

ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు కుమ్మరించిన సొమ్మును చూసి సామాన్యులు విస్తుపోతున్నారు. ఈ పరిస్థితులపై విసిగిపోయిన కొందరు సామాజిక వేదికలపై వ్యంగ్యంగా స్పందిస్తున్నారు. “ఎన్నికలు నిర్వహించి అనవసరంగా డబ్బు ఖర్చు చేసేకంటే, పదవులకు నేరుగా వేలంపాటలు నిర్వహిస్తే బాగుంటుంది కదా!” అంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. వార్డు మెంబర్ నుంచి ప్రధానమంత్రి వరకు ధరలు నిర్ణయించి, అత్యధికంగా పాడుకున్న వారికి పదవి కట్టబెట్టే ‘వేలం వ్యవస్థ’ వస్తే ప్రస్తుత రాజకీయ తీరుకు సరిగ్గా సరిపోతుందనే విమర్శలు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతున్నాయి.

### ఐదేళ్ల భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దు

రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. ఒక్క ఓటును అమ్ముకోవడం అంటే ఐదేళ్ల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమే. ఎన్నికల సమయంలో పంచే డబ్బు అభ్యర్థి జేబులోది కాదని, అది ప్రజల నుంచి దోచుకున్నదేనని గుర్తించాలి. అభ్యర్థులు పెడుతున్న భారీ ఖర్చుల వల్ల, గెలిచిన తర్వాత వారు ప్రజా సేవ కంటే పెట్టిన పెట్టుబడిని వెనక్కి తీసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.

### మార్పు ఎక్కడ మొదలవ్వాలి?

కేవలం నాయకులను నిందిస్తే సరిపోదని, ఓటర్లలో కూడా మార్పు రావాలని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**పారదర్శకత:** ఎన్నికల ఖర్చులపై కఠినమైన నియంత్రణ ఉండాలి.

**అవగాహన:** డబ్బు కోసం ఓటును అమ్మడం నేరమనే భావన ప్రతి పౌరుడిలో కలగాలి.

**నైతికత:** నాయకులు సేవను వృత్తిగా కాకుండా బాధ్యతగా భావించాలి.

ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే డబ్బు ప్రభావం తగ్గడం అత్యవసరం. ఓటు విలువను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. లేని పక్షంలో భవిష్యత్తు తరాలకు మనం ఒక దివాలా తీసిన ప్రజాస్వామ్యాన్ని అప్పగించాల్సి వస్తుంది.

## జమ్మికుంట కరీంనగర్
# ప్రధాన రహదారిపై భారీ గుంత
### నర్సింగాపూర్ గ్రామం వద్ద ప్రజల ప్రాణాలతో చెలగాటం



**వీణవంక, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** జమ్మికుంటకరీంనగర్ ప్రధాన రహదారిపై నర్సింగాపూర్ గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు కంటి గీటుగా మారింది. రాత్రి వేళల్లో ఈ గుంత స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవించే ప్రమాదం తీవ్రంగా పెరిగింది.ప్రధాన రహదారి కావడంతో రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే రహదారి మధ్యలో ఏర్పడిన ఈ గుంత కారణంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆ దారి వెంట కొత్తగా ప్రయాణించే వాహనదారులు గుంత గురించి ముందస్తు సమాచారం లేకపోవడంతో ఒక్కసారిగా బ్రేక్ వేయడం, వాహనాలు అదుపు తప్పడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.స్థానికుల కథనం ప్రకారం, గత కొన్ని రోజులుగా గుంత మరింత విస్తరించిందని, చిన్న వాహనాలు ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. నీరు నిల్వ ఉండటంతో గుంత లోతు అంచనా వేయడం కూడా కష్టమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంత పూడ్చాలని, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రాణాల మీద ఆటలాడే ఈ పరిస్థితిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ
### మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ

**గంభీరావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో కలిసి రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లు50 శాతం సబ్సిడీపై బ్రష్ కట్టర్, ట్రాక్టర్ కల్టివేటర్ లు, స్ప్రేయర్ వ్యవసాయ పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రైతులను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధకారి సలావుద్దీన్ , ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అజాం, ప్రభాకర్ రాజానర్సు, అక్కపల్లి బాలయ్య, తోపాటు నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పుల్వామా అమరవీరులకు ఘన నివాళి
### హుజూరాబాద్‌లో విద్యార్థుల ర్యాలీ



**హుజూరాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన పుల్వామా ఉగ్రదాడి జరిగి నేటికి ఏడేళ్లు పూర్తయిన సందర్భంగా, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన 40 మంది సిఆర్‌పిఎఫ్ వీర జవాన్లను స్మరిస్తూ స్థానిక ట్యూషన్ స్పాట్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీని ‘బ్లాక్ డే’గా పేర్కొంటూ, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ విద్యార్థులు చేపట్టిన ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. దేశభక్తి నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు శ్రీధర్ మాట్లాడుతూ... కన్నతల్లిని, కుటుంబాన్ని వదిలి సరిహద్దుల్లో కాపలా కాస్తూ ఉగ్రవాదుల కుట్రకు బలైన ఆ వీర కిశోరాల బలిదానం వెలకట్టలేనిదని కొనియాడారు. నేటి యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడమే కాకుండా, మన సైనికుల పట్ల గౌరవాన్ని చాటడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రేమికుల రోజు వేడుకల కంటే దేశం కోసం ప్రాణాలిచ్చిన వీరులను స్మరించుకోవడమే అత్యంత ముఖ్యమైన బాధ్యత అని అన్నారు. అనంతరం విద్యార్థులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ స్పాట్ ఇన్స్టిట్యూట్ ఉపాధ్యాయులు శరత్ బాబు, సరయు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన దేవయ్యకు లక్ష రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన పాలకవర్గం సభ్యులు. ఈ సందర్భంగా పెద్ద దేవయ్య లక్ష రూపాయల చెక్కు మంజూరు చేసినందుకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుల్వామా దాడిలో మరణించిన సైనికులకు
### హరి హర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** వేములవాడ హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు ఫిబ్రవరి 14 పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు ఘన నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పుల్వామా దాడిలో మరణించిన వీర సైనికులకు హరిహర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు అనంతరం వారు చేసిన ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ సైనికులకు హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వీర సైనికులను గుర్తు చేసుకుంటూ వారికి ప్రగాఢ సానుభూతి అందించారు అమర సైనికుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారూ అనంతరం వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరూ ఫిబ్రవరి 14 ని బ్లాక్ డే గా ప్రకటించినందున అమర వీర సైనికుల కోసం బ్లాక్ డే ని మనందరం పాటించాలని హరిహర చారిటబుల్ ట్రస్ట్ వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హరిహర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బండ వేణు, వైస్ చైర్మన్ చేకూర్తి నవీన్, ప్రధాన కార్యదర్శి సింహాచలం హరీష్, కోశాధికారి రమేష్, ముఖ్య సలహాదారుడు ఓదెల నరేష్, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల విశ్వాసానికి మున్సిపల్ ఫలితాలు నిదర్శనం

## కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

**రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి ప్రతిబింబమని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ ఆర్జీ–3లోని శ్రీపాద భవన్–ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కోల్ బెల్ట్ పరిధిలోని మున్సిపాలిటీలలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిందని, కార్పొరేషన్లలో కూడా భారీ మెజారి టీలు నమోదు కావడం కార్మిక లోకం కాంగ్రెస్‌పై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని అన్నారు. రాబోయే మేయర్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన, జాతీయ స్థాయిలో పార్టీ నాయకత్వం అందించిన మార్గదర్శకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వం సమన్వయంతో ఈ విజయాలు సాధ్యమ య్యాయని తెలిపారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన



ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగుతోందని, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల మద్దతు కోల్పోయిందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కొన్ని ప్రాంతాల్లో ఓట్లు సాధించినప్పటికీ ఒక్క మున్సిపాలిటీ గెలవలేకపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఐఎన్టీయూసీ కార్యకర్తలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారని, ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో కార్మిక నాయకులు కీలక పాత్ర పోషించారని ఆయన వెల్లడించారు. గతంలో సింగరేణి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన నాయకులు కార్మికులకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మంథని, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి ప్రాంతాల్లో స్థానిక నాయకుల సమన్వయం వల్లే విజయాలు సాధ్యమయ్యాయని అభినందించారు. ఇక ఎన్నికల నిర్వహణపై స్పందిస్తూ, పేపర్ బ్యాలెట్ విధానం పారదర్శకతకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో జరగనున్న ఎన్నికలు కూడా పేపర్ బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తే ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం స్థానిక సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి ధర్మపురి, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరేపల్లి శ్రీనివాస్, వెంకటస్వామి, జుబైర్, కుమార్, ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి, సందీప్, మొగిలి, పందు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రీ ప్రైమరీ వార్షికోత్సవం







**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్లో ఘనంగా ప్రీ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కృష్ణ హరి పాల్గొని చీకట్లను పారదోలే ఏకైక ఆయుధం విద్యనని పిల్లలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలంటే తల్లిదండ్రులు యజమాన్యం విద్యను క్రమశిక్షణతో అందించాలని అన్నారు. సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని పిల్లలను ఈ సందర్భంగా పలువురు వక్తలు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు నృత్యాలు ,నాటికలు ,పాటలతో ఆహ్లాదాన్ని అందించారు. పాఠశాల యజమాన్యం లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్ ,సంతోష్ ,లీనా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుబేర స్వామి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగంపెంచాలి

**సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్.శ్రీనివాస్ రాజ్.**



**వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్.శ్రీనివాస్ రాజ్ఆదేశించారు. శ్రీభీమేశ్వరఆలయంలో స్వామి వారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వాగతం పలికారు. శ్రీ భీమేశ్వర ఆలయంలోఅర్చకులు సీఎం ప్రిన్సిపల్, సెక్రెటరీ, కే.ఎస్,శ్రీనివాస్, రాజ్, కుస్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనం అందించారు. రాజన్న ఆలయవిస్తరణ, అభివృద్ధి పనులను సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్,శ్రీనివాస్రాజ్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలుచేశారు. సమావేశంలో ఆర్.అండ్, బి,సీ.ఈ, రాజేశ్వర్, ఎస్ఈ రాములు ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లావ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లాపశుసంవర్ధకశాఖ అధికారి రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్టించుకోండి

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామపంచాయతీ కుక్క చనిపోయి రెండు రోజులు అయింది తీవ్రదువా దుర్వాసన వస్తున్న గ్రామ పంచాయతీ పాలకవర్గం సిబ్బంది పట్టించుకోవడంలేదని అక్క పెల్లి గ్రామస్తులు ఆరోపణ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.



## మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని .ఆ గ్రామ మాజీ సర్పంచ్. మాదాసి సతీష్. జన్మదిన వేడుకలను .సర్పంచ్ బంగారు రమేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి. శాల్వాలతో. ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. వార్డు సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గ్రామస్తులు. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ సందర్శన

**కొనరావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఎస్సీ హాస్టల్‌ను ఆకస్మికంగా సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్ లు సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నివసిస్తున్న విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు, భోజనం నాణ్యత, వసతులు, పరిశుభ్రత వంటి అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలు, వంటగది పరిస్థితులను పరిశీలించరూ ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు చదువుకొని మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.



### పారమిత పాఠశాలలో అట్టహాసంగా

# "ఎబూలియెన్స్" వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**
స్థానిక నగరంలోని జ్యోతినగర్ పారమిత ఎక్స్ప్లోరికా పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎబూలియెన్స్" వార్షికోత్సవ వేడుకలు రేకుర్తిలోని రాజశ్రీ కన్వెన్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. "ఎబూలియెన్స్" శీర్షికతో జరిగిన ఈ వార్షికోత్సవంలో స్వార్థం, ఆశ, నిస్వార్థం వంటి భావాలను విద్యార్థులు వినూత్నంగా ఆవిష్కరించారు. సంతోషం యొక్క మూడు రూపాలను సృజనాత్మకంగా ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.సంతోషం మూడు రూపాలు ఆకట్టుకున్నాయిపుట్టినరోజులు, పెళ్లిళ్లు, కుటుంబ వేడుకలు వంటి సందర్భాలను నృత్య, నాటికల రూపంలో విద్యార్థులు చక్కగా ప్రతిబింబించారు. రైతుల జీవన పోరాటం, కాన్సర్‌ను జయించిన వారి ధైర్యగాథలు, దృష్టిహీనుల ఆత్మవిశ్వాసం వంటి అంశాలను హృదయానికి హత్తుకునేలా ప్రదర్శించారు. ప్రకృతిని కాపాడటం, క్రీడాకారుల కృషి, సైనికుల సేవలను గౌరవించడం వంటి అంశాల ద్వారా సమాజానికి సందేశాత్మకంగా కార్యక్రమాలు సాగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ, "ఎక్స్ప్లోరికా కేవలం పాఠశాల మాత్రమే కాదు, పిల్లల సమగ్ర అభివృద్ధికి ఒక మంచి వేదిక" అని అన్నారు. నిజమైన ఆనందం నిస్వార్థ సేవలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. వేడుకల్లో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, రష్మిత, అనుకర్ రావు, రాకేష్, ప్రాచి, వినోద్ రావు, హన్మంతరావు, పాఠశాల ప్రిన్సిపాల్ శర్మిష్ఠ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం మీద "ఎబూలియెన్స్" వార్షికోత్సవం విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ కన్నుల పండుగగా నిలిచింది.

# యూరియా కొరతపై రైతుల ధర్నా

## ఆన్‌లైన్ విధానంతో ఇబ్బందులు
## పాత విధానంలోనే సరఫరా చేయాలని డిమాండ్



**శంకరపట్నం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. సహకార సంఘం వద్ద నిమిషాల వ్యవధిలోనే యూరియా ఆన్‌లైన్ బుకింగ్ పూర్తవడంతో పలువురు రైతులు నిరాశకు గురయ్యారు. స్మార్ట్‌ఫోన్ ఉన్న రైతులు వెంటనే బుకింగ్ చేసుకోగా, ఫోన్ లేని మరియు చదువు తెలియని రైతులు ఇతరుల సహాయం కోరేలోపే స్టాక్ పూర్తైపోయిందని రైతులు వాపోయారు.రైతుల సమస్యలకు మద్దతుగా టీడీపీ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అడహాక్ కమిటీ సభ్యుడు మోరే ప్రభాకర్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నియోజ కవర్గం లోని పలు గ్రామాల్లో రైతులు యూరి యా కోసం సహకార సంఘాల ఎదుట, రహదారులపై ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. అయినా సంబంధిత ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం దుర దృష్టకరమని విమర్శించారు. ఆన్‌లైన్ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల నిరక్ష రాస్య రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఇతరుల వద్దకు పరుగులు తీసేలోపే ఆన్‌లైన్‌లో 'జీరో స్టాక్' చూపిస్తోందని తెలిపారు. దీంతో రైతులు విలువైన సమయాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు సరైన సమయంలో యూరియా అందకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానంలోనే యూరియా పంపిణీ చేయాలని మోరే ప్రభాకర్ డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు రేపటికి యూరియా సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దసరాపు సాగర్, ఇతర గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలకు ఇటిక్యాల యువకులు



**రాయికల్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామా నికి చెందిన అరికుప్పల అరుణ్ నేరెళ్ల ఇంద్రనీల్ లు శనివారం జరిగిన 5 నియోజకవర్గాల వాలీ బాల్ టోర్నమెంట్ సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడా పోటీ లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని గ్రామపంచాయతీ పాలకవర్గం ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మాని ంచారు. సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిర్వహిం చే వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి గ్రామ సేవా సమితి సభ్యులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ వార్డు సభ్యులు నిగ భూమేష్ కొక్కెర రాజేందర్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజశేఖర్ కోశాధికారి బయ్యని ఆంజయ్య కార్యదర్శి కుంచెపు గణేష్. ఉపాధ్యక్షులు నరేష్ దగడు వేణు నేరెళ్ల గంగాధర్ కొక్కు శేఖర్ పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సేవలు

**అందుబాటులో సమాచారం.. అన్ని సేవలు**
**అన్ని మార్గాల్లో సైన్ బోర్డులు**
**క్యూలైన్లు ఇతర చోట్ల తాగునీటి వసతి**
**అందుబాటులో బేబీ ఫీడింగ్ సెంటర్**
**దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిది, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్ని చోట్లా పూర్తి సమాచారం ఏర్పాటు చేశారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ప్రణాళిక ప్రకారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇలా ప్రతి చోట జిల్లా అధికారిని ఇన్చార్జిగా నియమించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాల్లో 10 హెల్ప్ డెస్క్ లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, సౌకర్యాలు, పారిశుద్ధ్యం, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లపై ఇప్పటికే రెండు సార్లు సంబంధిత అధికారులతో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశాలు నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.

### బేబీ ఫీడింగ్ రూమ్

చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా బేబీ ఫీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ గదుల్లో పరిశుభ్రమైన వాతావరణం, గోప్యత, కూర్చునే సదు-పాయాలు కల్పించారు. తల్లులు ప్రశాంతంగా పిల్లలకు పాలు ఇవ్వడానికి ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

### దివ్యాంగుల, వృద్ధుల కోసం వీల్ చైర్లు

దివ్యాంగ,వృద్ధ భక్తులు స్వామివారి దర్శనానికి సులభంగా చేరుకునేలా వీల్ చైర్ సౌకర్యం కల్పించారు. ప్రధాన ప్రవేశ ద్వారాలు, హెల్ప్ డెస్క్‌ల వద్ద వీల్ చైర్లు అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించారు. అవసరమైన సహాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకున్నారు. దాదాపు 100 వీల్ చైర్లు అందుబాటులో ఉన్నాయి.

### త్రాగునీటి కోసం స్టీల్ గ్లాసులు



భక్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా స్టీల్ గ్లాసులను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏర్పాటు చేశారు. అన్ని త్రాగునీటి కేంద్రాలు, క్యూ లైన్లలో గ్లాసుల శుభ్రతపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.

### సూచిక బోర్డులు

భక్తులు దారి తప్పకుండా దర్శన మార్గాలు, క్యూలైన్లు, మరుగుదొడ్లు, త్రాగునీటి కేంద్రాలు, హెల్ప్ డెస్క్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. తెలుగులో బోర్డులు ఏర్పాటు చేసి భక్తులకు మార్గనిర్దేశం చేస్తున్నారు.

### హెల్ప్ డెస్క్

భక్తుల సమస్యలు, సందేహాలకు వెంటనే స్పందించేందుకు 10 హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. దర్శన సమయాలు, వసతి, వైద్య సహాయం, దివ్యాంగుల సదు-పాయాలు తదితర సమాచారం ఇక్కడ పొందవచ్చని అధికారులు తెలిపారు.

### వైద్య శిబిరాలు




భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అత్యవసర చికిత్స, ప్రాథమిక వైద్య సేవలు, మందుల పంపిణీ కోసం వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అనారోగ్యం, గాయాలు తదితర సమస్యలు తలెత్తిన వెంటనే చికిత్స అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. గుడి ఆవరణలో వైద్య సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది ఉన్నారు.

### కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ



జాతర ఏర్పాట్లు, సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల సహాయంతో భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా

### పారిశుద్ధ్య నిర్వహణ

పంచాయితీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో దేవస్థానం పరిసరాలు, ప్రధాన రహదారులు, క్యూలైన్లు, మరుగుదొడ్ల వద్ద పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టారు. చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు నిరంతరంగా కొనసాగించేలా ప్రత్యేక సిబ్బంది, వాహనాలను నియమించారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.





## పశువుల పాకలకు నిలయాలుగా

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు?

- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా డబుల్ బెడ్ రూం ఇళ్లు ?
- ప్రజా ప్రభుత్వం పై నమ్మకంతో పేదలు ఎదురుచూపులు.
- నిర్మాణాలు పూర్తి చేసి నిరుపేదలకు అందించాలని వేడుకోలు



5) **ఎండపల్లి, , ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం పేదలకు,ఆశావాహుల కళ్లకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఒకవైపు స్లాబ్ వరకు పూర్తి అయిన ఇండ్లు నిరుపయోగంగా ఉండగా మరోవైపు అర్ధాంతరంగా నిల్చిన మరిన్ని ఇళ్ల సముదాయం పశువుల షెడ్డులా మారింది. మందు బాబులకు అడ్డాలుగా మారి అసాంఘిక



కార్యక్రమాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు, జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట, చర్లపల్లి లో నెలకొంది,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు పనులు పూర్తిచేసి నివాసయోగ్యంగా తీర్చిదిద్ది అప్పగిస్తామని లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తించారు. 2018 జనవరి 25న శిలాఫలకం వేసి,తీరా పనులు ప్రారంభించి,అసంపూర్తిగా నిర్మించి, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల నాసిరకం పనులతో ఎక్కడి పనుకు అక్కడ నిలిచిపోయి కొన్ని ఇల్లు స్లాబ్ నిర్మాణం వరకు పూర్తి కాగా ఇంకొన్ని ఇల్లు మధ్యలోనే ఆగిపోయి,అటు మందు బాబులకు ఇటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారకముందే మొత్తానికి ఇల్లు నిర్మించుకోవడానికి కనీస భూమి లేని నిరుపేదలకు కానీ నేటికీ సొంతింటి కల నెరవేరని పరిస్థితి ఇదిలా ఉంటే నూతనంగా కొలువుదీరిన ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన, మొదటి దశలో అది భూమి ఉన్నవారికి మాత్రమే వర్తించడంతో భూమి లేని పేదలు అసహనం వ్యక్తం చేస్తున్నారుసొంతింటిని అందిస్తామని ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం పనులు పలు కారణాలతో అర్ధాంతరంగా నిలిచాయి.ఫలితంగా డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం కాస్తా నేడు పశువుల పాకగా రూపాంతరం చెందింది. వేసిన శిలాఫలకం కూడా కింద పడిపోయి దెబ్బతింది, దీనికి కారణం ఏదేమైనా ,దీంతో ప్రతిపాదిత పనులను సకాలంలో పూర్తిచేసి,అప్పగిస్తే పేద కుటుంబాలకు నీడనివ్వాల్సిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యంతో పశువులకు ఆవాసాలుగా మారాయని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిరుపయోగంగా ఉండటానికి అప్పటి ప్రభుత్వం, కాంట్రాక్టర్ ల అలసత్వమే కారణమని పలువురు అభిప్రాయ పడుతున్నారు,ఇప్పటికైనా ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నాణ్యమైన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తా



గుల్లకోటలో అసంపూర్తి నిర్మాణం లో ఉండి నిరు పయోగంగా ఉన్న పశువుల పాకగా మారిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సమస్యను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ , రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని తెలిపారు.

**గొల్లపల్లి మల్లేష్ గౌడ్ ,**
**సర్పంచ్ గుల్లకోట**

### సమస్య పరిష్కారానికి కృషి



చర్లపల్లి గ్రామంలో అసంపూర్తి నిర్మాణంలో నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంపై,మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాం.

**పడిదం లావణ్య మొగిలి**
**సర్పంచ్ చర్లపల్లి**

## జండా చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు



**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన జండా చౌరస్తా వద్ద శనివారం భారీగా భక్తుల రద్దీ నెలకొంది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు, చిన్నారులు ద్విచక్ర వాహనాలపై చేరుకుని పూజా సామాగ్రి కొనుగోలు చేయడానికి తరలివచ్చారు. ఈ క్రమంలో ప్రధాన రహదారి వెంట పలు దుకాణదారులు, చిరు వ్యాపారులు రోడ్డుపై తాత్కాలికంగా పూజా సామాగ్రి, పండ్లు, పూల దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయింది. వాహనాలు ముందుకు కదలలేక కొంతసేపు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జండా చౌరస్తా ప్రాంతం పూర్తిగా కిటకిటలాడడంతో పోలీసులు ట్రాఫిక్ నియంత్రణకు ప్రయత్నించినప్పటికీ, రహదారిపై ఏర్పాటు చేసిన దుకాణాలు పరిస్థితిని మరింత క్లిష్టం చేశాయి. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి, ట్రాఫిక్‌ను సక్రమంగా మళ్లించే చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## బీజేపీలో చేరిన ఇండిపెండెంట్ కార్పొరేటర్లు

### కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కొద్దిసేపటి క్రితం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ ఈరోజు హైదరాబాద్ కు విచ్చేసి బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరో ఏఐఎఫ్ బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది. వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని ద్రుష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్‌లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడం వంటి అంశాలను ద్రుష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## విద్యాసంస్కార్ పాఠశాలలో ఘనంగా ఆవిష్కార్ మేళా

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** నగరంలోని విద్యా సంస్కార్ పాఠశాల నందు మాంటిస్సోరి విద్యావిధానంలో ఆవిష్కార్ మేళాను శనివారం నిర్వహించారు. ఈ మేళా ఉద్దేశ్యం విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, తల్లిదండ్రులకు, సమాజానికి మాంటిస్సోరి విద్యా విధానం అంటే ఏమిటి? అది ఎలా పనిచేస్తుంది? అనే విషయాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు విద్యా సామాగ్రితో చేసిన ప్రదర్శనలు అందరిన ఆట్టుకు న్నాయి. పిల్లలు స్వయంగా నేర్చుకునే విధానం, ఆచరణా త్మాకమైన జీవన వైపుణ్యాలు, భాష, సంస్కృతి సంబంధిత కార్యకలాపాలను ప్రత్యక్షంగా ప్రదర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ పిన్నింటి నారాయణ రెడ్డి, డైరెక్టర్ పిన్నింటి సంగీత రెడ్డి తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లాపూర్‌లో ఘనంగా శ్రీ కనక సోమేశ్వర స్వామి ఇరుముడి పూజ



**మల్లాపూర్ మండలం, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి).**

మల్లాపూర్ మండలంలో శ్రీ కనక సోమేశ్వర స్వామి శివ దీక్ష స్వాములు ఇరుముడి మహోత్తరమైన ఇరుముడి కార్యక్రమాన్ని విజయ వంతం చేస్తూ శ్రీ కనక సోమేశ్వర స్వామి సన్నిధానం చేరుకొని స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంఘ గంగ రాజం, గురు స్వాములు బండారి రమేష్, శనిగరపు శంకర్, చిట్యాల లక్ష్మణ్ ,సర్పంచ్ అచ్చు కిషన్, గోపిడి రమేష్ రెడ్డి ,బొక్కల నాగరాజు ,క్యాతం సురేష్ రెడ్డి, అరికంటి రాజేందర్, నూతిపెల్లి అశోక్ ,నాగేంద్ర, కైరా నాగేశ్వర్ ,ద్యగ రాజన్న సూర్యశంకర్ ,మినుగు నరేష్, కొప్పెలా మహేష్ రెడ్డి, గురుస్వాముల ఆధ్వర్యంలో బలిజబెల్లి శ్రీ ప్రభాకర్ శర్మ కర చారములచే ఈ మహాతరమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.

# నిఘా నీడలో మహాజాతర

**175 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ.**



**వేములవాడ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం లో జరుగుతున్న మహాజాతర సందర్భంగా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం, ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్లు, పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు జెర్సీలు అందజేత



**కోనారావుపేట, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

కొనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో విజేతలుగ నిలిచినా వీర్ణపెల్లి మండలం రంగంపేట టీం కు మరియు రన్నర్ గా నిలిచిన కోనరావుపేట మండలం కనగర్తి టీం లకు దాదాపు పన్నెండు వేల విలువగల జెర్సీలను అందజేయడం జరిగిందని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రాంచంద్రం తెలిపారు. గ్రామాల్లో యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి క్రిడల పట్ల ద్రుష్టి సారించాలని మానసిక శారీరకంగా దృడంగా ఉండాలని క్రీడాకారులు తమ గ్రామాలకు మండలలకు జిల్లాకు మరియు వారి తల్లి దండ్రులకు మంచి పేరు తీసుక రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కనగర్తి గ్రామ సర్పంచ్ మల్యాల స్వామి, ఉప సర్పంచ్ వంగపెల్లి శేఖర్,బెండ్రేపు శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, భూంరెడ్డి, ప్రసాద్, ఎల్లం, రవి, రమేష్, నరేష్, రాజు, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు

# ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన నిలబడతాం

## కాంగ్రెస్, బీజేపీ లోపాయికారీ ఒప్పందం ..బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లహరి శంకర్




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):**

నగర పాలక సంస్థ ఎన్నికల తీర్పును గౌరవిస్తూ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడతామని, నగర సమస్యలపై రాజీ పడకుండా పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లహరి శంకర్ తెలిపారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజల తీర్పును శిరసావహిస్తున్నామని, తమకు మద్దతు తెలిపిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్‌లో బీజేపీ గెలుచుకున్న 30 సీట్లలో 11 మంది మాజీ బీఆర్ఎస్ అభ్యర్థులేనని, ఇతర పార్టీల నేతలను చేర్చుకుని సాధించిన విజయం నైతికంగా సమర్థించదగినది కాదని విమర్శించారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇతర మున్సిపాలిటీల్లో బీజేపీ పరాజయం పాలవ్వడం కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యమని ఎద్దేవా చేశారు. మేయర్ ప్రమాణ స్వీకారానికి ముందే నగర అభివృద్ధిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత పదేళ్లుగా బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన బండి సంజయ్, అదే పార్టీకి చెందిన వారిని బీజేపీలో ఎలా చేర్చుకున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఒక్కో అభ్యర్థి రూ.50 లక్షలు ఖర్చు చేశారని ఆరోపిస్తూ, ఆ నిధుల మూలాలు వెల్లడించాలని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని ఆరోపించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ హయాంలో అభ్యర్థులు అక్రమాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాలని ధైర్యంగా చెప్పారని, ఇప్పుడు బీజేపీ కార్పొరేటర్ల విషయంలో అలాంటి హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పి, గెలిచిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థులను లేకుండా చేస్తానని వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాజకీయ ప్రతీకారం కాకుండా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసిన టీటీడీ ఆలయ పనులు ఎందుకు నిలిచిపోయాయో వివరించాలని, కేంద్ర మంత్రిగా నగరానికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన కార్యకర్తలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, పార్టీ కోసం శ్రమించిన వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, తొంటి రాజేందర్, రాచకొండ నరేష్, అనుమల్ల ఉమా శంకర్, దూలం సంపత్ గౌడ్, నాగుల కిరణ్ కుమార్ గౌడ్, దుర్గం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత రవికిరణ్‌కు ఘననివాళి

**కుటుంబ సభ్యులకు ప్రశంస పత్రం అందజేత**

**రామగిరి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్‌కు చెందిన బాదం రవికిరణ్ స్మారకార్థం నిర్వహించిన సంతాప సభలో మాజీ జెడ్పీటీసీ, లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణరెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికిరణ్ నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపునిచ్చిన కుటుంబ సభ్యుల మానవతా నిర్ణయాన్ని ప్రశంసిస్తూ వారికి ప్రశంస పత్రం అందజేశారు. తీవ్ర విషాద సమయంలో కూడా కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం గొప్ప సేవ అని కొనియాడారు. ఒక మనిషి ఈ లోకంలో లేకపోయినా, ఆయన నేత్రాల ద్వారా మరో ఇద్దరు ప్రపంచాన్ని చూడగలగడం అత్యంత మహోన్నతమైన దాతృత్వమని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ విధమైన సేవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి, నూక రమేష్, ఒర్రె సదయ్య, వార్డ్ సభ్యులు గోనె రాము, బనక అంజయ్య, సమ్మయ్య, బాలయ్య, మోహన్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



Komuravelly Rammurthy

M/S MAHINDRA INDUSTRIES

M/S KOMURAVELLY INDUSTRIES

Vill: Katnapally, (Mdl) Sulthanabad,(D) Peddapalli (T.S)

